ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మే 8, 2026 | సంపుటి - 22 | సంచిక 219 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, నినాదం:**

అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల

▸▸వివరాలు 12 లో..

# కరీంనగరం రణరంగం







- రెచ్చిపోయిన బీజేపీ కార్యకర్తలు
- కౌశిక్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం
- గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి
- ప్రజా ఆస్తుల విధ్వంసం
- చెదరగొట్టిన పోలీసులు



పోలీసుల ముందే దుండగుల దాడి

**(నినాదం - స్టేట్ బ్యూరో):**

**కరీంనగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్రమంత్రి బండి సంజయ్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. లీడర్ల నోటి దూలతో ఛాలెంజ్‌లు ఎక్కువ కాగా, దాన్ని అదనుగా భావించిన కార్యకర్తలు భౌతిక దాడులకు తెగబడ్డారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయాలు, వాహనాలపై కర్రలతో విచ్చలవిడిగా దాడికి దిగారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మూకుమ్మడి దాడికి దిగడంతో కరీం'నగరం' రణరంగంగా మారింది.**

కరీంనగర్ పట్టణంతో పాటు హుజురాబాద్ లోని కౌశిక్ రెడ్డి కార్యాలయంపై కూడా దాడికి తెగబడ్డారు కాగా పోలీసులు ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకోలేదు. వాహనాన్ని, కార్యాలయాన్ని ధ్వంసం చేస్తున్న సమయంలో సైతం శాంతి భద్రతలు అదుపుతప్పుతున్నాయనే సోయి పోలీసులకు లేకుండా పోయింది. రోడ్లపై శాంతియుతంగా ధర్నాలు, ఆందోళనలు చేసే ప్రజలను లాఠీలతో హడలెత్తించే పోలీసులు.., ఇంతగా కర్రలతో దాడులు జరుగుతున్నప్పటికీ అలా చూస్తూ ఉండిపోయారు. ఏకంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయే స్వయంగా దాడికి ప్రేరేపించినట్టు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డిలు ఆరోపిస్తున్నారు.

### అసలేం జరిగింది..?

ఈ నెల మొదటి వారంలో కరీంనగర్ లో ఓ నగల షాపులో జరిగిన దోపిడికి సంబంధించి బాధితులను పరామర్శించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కరీంనగర్ కు వచ్చిన సందర్భంగా.., కరీంనగర్ లో శాంతి భద్రతలపై, బండి సంజయ్ మీద 'కాందిశీకులు, డ్రగ్స్ వాడకం' పై ఆరోపణలు చేశారు. అదే సమయంలో బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ కేసిఆర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏకంగా 'గుండె పోటు వచ్చి చస్తాడు ముసలోడు' అంటూ వ్యాఖ్యానించడం బిఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన రేకెత్తించింది. అదే సమయంలో నిన్న కరీంనగర్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఆ సందర్భంగా 'కెసిఆర్ కు పుట్టిన వాడివే అయితే'.. అంటూ మరీ ఘోరంగా మాట్లాడారు. దీంతో గురువారం ఉదయం హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బండి సంజయ్ పై కామెంట్లు చేశారు. 'డ్రగ్స్ కలిపిన తంబాకు తింటున్నాడు' అంటూ తాము కూడా ఆరోపణ చేస్తామని, ఏవైనా ఆరోపణలు చేసే సమయంలో ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని కామెంట్ చేయడంతో ఒక్కసారిగా కార్యకర్తలు ఊగిపోయారు. భౌతిక దాడులకు దిగారు. కర్రలతో కార్యాలయం లోపలకు జొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డి వాహనం పై లావాటి కర్రలతో తీవ్రంగా దాడి చేశారు. బీజేపీ శ్రేణులు తెగబడ్డ తీరును టీవీల్లో చూస్తున్న జనమంతా ఆందోళన చెందుతున్నారు. ఈ దాడులపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ ప్రజలైతే భయంతో హడలిపోయారు. రాత్రి కూడా దాడులు కొనసాగే అవకాశం ఉందనే పుకార్లు వెలవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కరీంనగర్, హుజరాబాద్ కార్యాలయాలతోపాటు మహిళా నాయకురాళ్ళపై కూడా దాడులు జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి.ఇక ఈ దాడులపై తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళన చేపట్టే అవకాశం ఉంది. అయితే ఇంత జరుగుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ దాడులపై పెద్దగా పట్టించుకున్నట్లు కనబడడం లేదు. ఇక నగల షాపు దోపిడీకి సంబంధించి ఇంకా ముందడుగు పడలేదు. కాగా దాన్ని డైవర్ట్ చేసే విషయమై కూడా కుట్రలు జరుగుతున్నట్టు బిఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.



దాడిలో ధ్వంసమైన కారు



దాడికి ముందు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్

### సిపి పాత్రపై అనుమానాలు : కౌశిక్ రెడ్డి

కాగా పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ వాహనాలు , బిఆర్ఎస్ కార్యాలయం పై దాడుల వ్యవహారంలో కరీంనగర్ సిపి గౌస్ ఆలం పాత్ర ఉన్నట్టు పాడి కౌశిక్ రెడ్డి ఆరోపిస్తున్నారు. చాలాకాలంగా కౌశిక్ రెడ్డి సిపి పై పలు ఫిర్యాదులు చేశారు. మీడియాలో కూడా ఆరోపణలు చేశారు. నిన్న,మొన్నటి పరిస్థితులు, గురువారం కౌశిక్ రెడ్డి బండి సంజయ్ పై చేసిన ఆరోపణల నేపథ్యంలో జరిగిన ఈ దాడులకు సంబంధించి.. , బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కరీంనగర్ సిపి కలిసి తనను చంపడానికి కుట్ర చేస్తున్నారంటూ కౌశిక్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ విషయమై డీజీపీని కలిసినా లాభం ఉండకపోవచ్చంటూ కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా తనకు ప్రాణ భయం ఉన్నదని, ఎమ్మెల్యేల పైనే ఇలా భౌతిక దాడులకు దిగితే తెలంగాణలో శాంతి భద్రతలపై అనుమానాలున్నాయని కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. కాగా కేటీఆర్.., కౌశిక్ రెడ్డి , గంగుల కమలాకర్ తో మాట్లాడి న్యాయస్థానాన్ని ఆశ్రయించే దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

## 12న అసోంలో ప్రభుత్వ ఏర్పాటు



**గౌహతి, నినాదం:**

అస్సాంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ఘన విజయం సాధించింది. దీంతో అక్కడ వరుసగా మూడోసారి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. మే 12న బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కొలువుదీరనుందని అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కోటా వెల్లడించారు.

2

## వడ్డీలేని రుణాలు రూ.5 నుంచి 10 లక్షలకు పెంపు

- మహిళా సంఘాలకు సీతక్క శుభవార్త
- ఈ మొత్తాలకు ప్రభుత్వమే వడ్డీల చెల్లింపు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

2



## ప్రతి పేద కుటుంబానికీ సొంత ఇల్లు



### భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదు
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్ష
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2

**హైదరాబాద్, మే 7(నినాదం):**

ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూయాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు.



## ముగ్గురి ప్రాణాలు తీసిన ఈత సరదా

- సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం
- హల్దీ వాగులో మునిగిముగ్గురు యువకుల దుర్మరణం

**సిద్దిపేట, నినాదం:**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒక శుభకార్యానికి హాజరై, ఆ సంతోషాన్ని పంచుకోవాల్సిన యువకులు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది.

2

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

రిపీటెడ్‌గా పట్టుబడితు పిడి యాక్ట్ పెట్టే ఆలోచన



### ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు

### సమీక్షలో డిజిపి సివి ఆనంద్

2

**రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు.**

## రాష్ట్ర మంత్రి పొన్నంకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు



## తమిళనాట కొనసాగుతున్న ఉత్కంఠ

- గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ
- మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్
- టీవీకే పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి
- సుప్రీంకు వెళ్లే యోచనలో దళపతి
- కొనసాగుతున్న రిసార్ట్ రాజకీయాలు
- ఎమ్మెల్యేలను రిసార్టుకు తరలించిన ఎఐడిఎంకె
- అద్భుతం జరగుతోందన్న ఎఐడిఎంకె నేత అన్బళగన్

వివరాలు 2



**తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు**

## బెంగాల్ అసెంబ్లీ రద్దు

- గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఉత్తర్వులు
- రాజీనామాకు మమత ససేమిరా అనడంతో నిర్ణయం

**కోల్‌కతా, నినాదం:**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. రాజీనామా చేసేది లేదని ఇటీవల మమతా బెనర్జీ ప్రకటించారు. దీంతో ఈ చర్య అనివార్యమయ్యింది. లేకుంటే రాజ్యాంగ పరంగా చిక్కులు వచ్చేవి. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి.



తరువాయి 2

# మొక్కజొన్న రైతుల సమస్యలపై స్పందించిన కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మే 7 (నినాదం)**


అయిజ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కాటాలు జరిగినా, లారీలు మరియు హమాలీల సమస్య వల్ల 85,000 బస్తాలు గత 20 రోజులుగా కొనుగోలు కేంద్ర ఆవరణంలో ఉన్నాయని అకాల వర్షం వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయి పరిస్థితులు ఉన్న దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని గురువారం ఉదయం 7:30 గంటలకు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించగా గంటల వ్యవధిలోనే స్పందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప,జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ ఆర్డీవో వెంకటేశ్వ రరావు, మార్క్ఫెడ్ డి ఎం చంద్రమౌళి, కొనుగోలు నోడల్ ఆఫీసర్ సక్రియా నాయక్, మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ ఏ ఈ ఓ లు హుటాహుటిన అయిజ కొనుగోలు కేంద్రానికి చేరుకొని సమస్యపై సామరస్య పరిష్కారాన్ని చూపారు.



పట్టణంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో దాదాపు 85 వేల బస్తాల మొక్కజొన్న ట్రాన్స్పోర్ట్ చేయడానికి సిద్ధంగా ఉంది. కానీ లారీలు వాటిని అన్లోడ్ చేసే హమాలీల సమస్య వల్ల గత 20 రోజులుగా షిప్టింగ్ మార్కెట్ ఆవరణ అంతా మొక్కజొన్న



బస్తాలతో నిండిపోయింది. ఈనెల 7 వ తేదీన పిఎసిఎస్ చైర్మన్ గా తిరిగి పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి వెంటనే ఈ విషయాన్ని అన్ని వివరాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి లిఖిత పూర్వకంగా తెలియజేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ గారు పై సమస్యకు పరిష్కారం చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అయిజ కు తరలివచ్చిన జిల్లా యంత్రాంగం వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నది.



ఒక్క ఒక్కో బస్తా అన్లోడ్ చేయడానికి 9 రూపాయలు హమాలి కోరుతుండగా ప్రభుత్వం మాత్రం 6.50 రూపాయలు ఇస్తామం టున్నది. మధ్య మార్గంగా వర్షం వస్తే మొక్కజొన్నంతా కలిసి అకాల వర్షాలు వస్తే తీవ్రంగా నష్టం అయ్యే పరిస్థితి వస్తుంది కనుక ఒక అంగీకారం కి రావాలని అధికారులు చేసిన సూచన మేరకు చైర్మన్ మధుసూదన్ రెడ్డి రైతులతో సమాలోచనలు జరిపారు. లారీ డ్రైవర్లకు ఒక్కో బస్తాకు ఒక రూపాయి మామూలు ఇస్తుండగా వాటిని ఇవ్వకుండగా అట్టి డబ్బులు హమాలిలకు మరో 1.50 పైసలు కలిపి ఇస్తే శీఘ్రంగా ఈ పనులు పూర్తవుతాయని రైతులను, వర్షం వస్తే అన వసరంగా ఇబ్బందులు గురవుతాయని రైతులతో చర్చించి వారిని ఒప్పించారు. దీంతో శుక్రవారం ఉదయం నుంచి సరుకు రవాణా ప్రక్రియ మొదలవుతుందని వివరించారు.అదేవిధంగా రైతులు సొంతంగా లారీలు గాని డీసీఎం లు గాని ట్రాక్టర్లు గాని తెచ్చుకుంటే దానికి సంబంధించిన రవాణా చార్జీలు కూడా కాంట్రాక్టర్ నుంచి ఇప్పి స్తానని ఆయన హామీ ఇచ్చారు.

## జనగణన అవగాహన కోసం
# నాగర్‌కర్నూల్‌లో మార్నింగ్ వాక్

**జనగణన ర్యాలీలో పాల్గొనాలని ప్రజలకు పిలుపు,**
**జనగణన విజయవంతానికి అధికారుల విస్తృత ఏర్పాట్లు**
**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ మే 7 ( నినాదం)**

నాగర్‌కర్నూల్ జిల్లాలో 2027 జనగణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సిబ్బందికి నాలుగు విడతల్లో సమగ్ర శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే తొలి విడత ఇంటింటి జనగణన కార్యక్రమంలో పాల్గొనే 1,567 మంది ఎన్యూమరేటర్లు, 274 మంది సూపర్వైజర్లకు పకడ్బందీగా శిక్షణ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జనగణన నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, సిబ్బంది పూర్తిగా సిద్ధంగా ఉన్నారని ప్రజలు ఈ నెల 10వ తేదీలోగా స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేసి జనగణన కార్యక్రమానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 6:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ క్రీడా మైదానం



నుంచి మార్నింగ్ వాక్ మరియు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# కూలీలకు రావాల్సిన డబ్బులను వెంటనే ఇప్పించాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్గం సుజాత**

**నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం) :**

ఉపాధి హామి కూలీలకు ఫిబ్రవరి 5 నుంచి ఇప్పటి వరకు కూలీ డబ్బులు రాలేదని, వాటిని వెంటనే ఇప్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్గం సుజాత అన్నారు. నవీపేట్ మండల్ దర్యాపూర్ గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో గురువారం ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సుజాత మాట్లాడుతూ ఉపాధి హామి కూలీలకు కనీసం మౌలిక సదుపాయాలు లేవన్నారు. మంచి నీరు, టెంటు, మెడికల్ కిట్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేవని, వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ సెక్రటరీ రవీందర్ నాయక్ కి వినతి పత్రం అందించారు. సెక్రటరీ స్పందించి మంచి నీరు, మెడికల్ కిట్టు లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ కి చెప్పామని అన్నారు. కానీ ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వల్ల కూలీలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి



రమాదేవి, కమిటీ సభ్యులు సావిత్రమ్మ స్వరూప, షమీం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ పి.వసంత్, సిఐటియు జిల్లా నాయకులు నాయక వాడి, శ్రీను పాల్గొన్నారు.

# ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను ప్రారంభించిన సీపీ

**నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం) :**

నిజామాబాద్ నగరంలో పలు కూడళ్ల వద్ద ఎండ తీవ్రతను తగ్గించడానికి ఏర్పాటు చేసిన ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ప్రారంభించారు.వేసవి కాలంలో తీవ్ర ఎండల ప్రభావంతో ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గురువారం కోర్ట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేయించిన యంత్రాన్ని గురువారం సీపీ మిస్ట్ యంత్రాల పనితీరును ట్రాఫిక్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫాగింగ్ మిస్ట్ యంత్రాల ద్వారా సుమారుగా మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతను తగ్గించుకోవచ్చని వేసవి నుంచి కాస్త ఉపశమనం లభిస్తుందని సీపీ అన్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బందికి ఎల్లవేళలా ఆరోగ్య రీత్యా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి తగు చర్యలు తీసుకొని, సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. మిస్ట్



యంత్రాలను ఏర్పాటు చేయడానికి సహకరించిన వాసవి క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ పబ్బ ప్రసాద్, అశోక్, సిబ్బంది అనిల్, రహీం, నరేష్ షాకీర్, గాంధీ శంకర్ లు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆహ్వానం

**ఓణీల శుభకార్యానికి ఆహ్వానించిన ముదిగొండ నాయకులు**

**మధిర, మే 7 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను గురువారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ముదిగొండకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగాని నాగరాజు తన కుమార్తెల ఓణీల శుభకార్యానికి విచ్చేయాలని కోరుతూ డిప్యూటీ సీఎంకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఆహ్వానంపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, శుభకార్యానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల వీరబాబు (మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షుడు), చెరుకుపల్లి రాంబాబు (ముదిగొండ మండల ఎస్ ఎస్ సి ఎల్ అధ్యక్షుడు), నాయిని వీర నారాయణ,(ముదిగొండ మండల నాయకులు), దొంతగాని నాగరాజు (ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు), ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధి మరియు పార్టీ బలోపేతంపై పలు అంశాలను నాయకులు చర్చించారు.

# పంటల అవశేషాలను కాల్చవద్దు

**అగ్ని ప్రమాదాల నివారణకు**
**రైతులు సహకరించాలి: సిఐ డి. మధు**

**మధిర, మే 7 (నినాదం):**



రైతులు పంటల అవశేషాలను కాల్చడం ద్వారా మంటలు విస్తరించి ప్రమాదాలకు, పంటల నష్టాలకు దారి తీసే అవకాశం ఉందని, అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలని మధిర రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. మధు రైతులను కోరారు. గురువారం తన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో బోనకల్, మధిర రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓ లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పంటలు కోతలు అయిపోయిన తర్వాత మిగిలిన అవశేషాలను కాల్చేందుకు ఎక్కువగా ప్రయత్నిస్తుంటారు అని అన్నారు. దీనివలన సమీప పొలాలలోని పంటలకు మంటలు విస్తరించే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలోనే విద్యుత్తు లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, సి ఐ మధు తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి, తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. సర్కిల్ పరిధిలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు తరచుగా వెలుగు చూస్తున్నాయని అన్నారు. పంట అవశేషాలను కాల్చినప్పుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వలన ప్రజల్లో శ్వాస కోస సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే దహనం వల్ల నేలలోని సేంద్రీయ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, ఫొటోస్ వంటి కీలక పోషకాలు నశించి, భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధార పడవలసి వస్తుందని వ్యవసాయ ఖర్చులు ఎక్కువ అవుతాయని, ఖర్చులు పెరిగి దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా, రోటవేటర్ ద్వారా నేలలో కలియ దున్నడం, కంపోస్ట్ లేదా వర్మి కంపోస్ట్ ను తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రచారం మాయాలను అవలంబించాలని, ఆయన రైతులను కోరారు. పంటల అవశేషాలను కాల్చే చర్యలను నిలువరించేందుకు రైతులకు అవగాహన కల్పించే దిశగా పోలీసు శాఖ ద్వారా చర్యలు చేపడుతున్నామని సిఐ మధు తెలిపారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**కూలీలను పెంచాలి... సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**

**ఆర్మూర్ మే 7 (నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏరుగట్ల గ్రామపంచాయతీ పరిధిలో గల ముసలమ్మకుంటలో, చెరువు లో జరుగుతున్న పూడిక తీత పనులను గురువారం రోజున ఏర్గట్ల మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. చెరువులోకి వర్షం నీరు ఎక్కువ ప్రాంతం నుండి వచ్చే చెరువు ప్రాంతంలో పూడిక తీత పనులు కొనసాగించాలన్నారు. ఉపాధి ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల విషయమై స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లతో చర్చించారు. ఉపాధి హామీ పథకం లో పనులు జరిగే ప్రాంతంలో పనులు చురుకుగా సాగేలా మరింత కూలీలను పనులకు వచ్చేలా కృషి చేయాలని,కూలీలకు పనులలో ఉపాధి కల్పించాలని ఎంపీడీవో మెట్లకు వివరించారు. పని జరిగే ప్రాంతంలో కచ్చితంగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎయిడ్స్ కిట్టు, టెంట్లు, తాగునీరు, ఓ ఆర్ ఎస్ ఎస్ పాకెట్లను ఉపాధి హామీ కూలీలకు అందించాలన్నారు. పలు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని, ఈజీఎస్ సిబ్బందిని, ఆదేశించడం జరిగింది. ఉదయం 6 గంటలకు నుండి 10 గంటల వరకు పనిచేయాలని, ఎండ నుండి కాపాడుకోవాలి అని, జాబ్ కార్డు కలిగిన అందరు కూలీలు కచ్చితంగా హాజరుకావాలని, ఎవరైతే జాబు కార్డు కలిగి ఉండి ఉపాధి హామీ పనికి రారో వారి యొక్క జాబ్ కార్డులను తొలగించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలియజేశారు.అర్హత కలిగిన ఉపాధి హామీ కూలీలందరూ ఖచ్చితంగా పనికి రావాల్సిందిగా ఎంపీడీవో కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, తదితరులు,పాల్గొన్నారు.





# హోటళ్లు, దాబాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**నిబంధనలు పాటించని నిర్వాహకులకు నోటీసులు జారీ**

**అశ్వారావుపేట ఏప్రిల్ 7(నినాదం):**

అశ్వారావుపేట మండలం లో పలు చోట్ల రెస్టారెంట్లు దాబా తనికి లు చేశారు ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే ఉద్దేశంతో గురువారం అశ్వరావుపేట పరిసర ప్రాంతాల్లోని పలు హోటళ్లు, ఢాబాలపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా హోటళ్లు, ఢాబాలలో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాల నిల్వ విధానం, వంటశాలల నిర్వహణ, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు, సిబ్బంది ఆరోగ్య ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీలలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 ప్రకారం మొత్తం 5 యాక్ట్ నమూనాలు, 12 సర్వైలెన్స్ నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించారు.నిబంధనలు పూర్తిస్థాయిలో పాటించని హోటళ్లు, ఢాబాల నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారికి ఒక వారం గడువు ఇచ్చి, తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని ఆదేశించారు. గడువులోగా లైసెన్సులు పొందని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆహార వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగదారులకు అందించాలని సూచించారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీలలో డిజిగ్నేటెడ్ ఆఫీసర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు

**జనాభా లెక్కల స్వీయ గణనకు సహకరించండి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 7( నినాదం )**



జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వీయ గణనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్యుమరేటర్ల అవసరం లేకుండానే ప్రజలే తమ వివరాలను సొంతంగా సంబంధిత వెబ్సైట్లో నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలనీ వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తర్వాత తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తరువాత సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకున్న వారి ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 4329 మంది సంబంధిత పోర్టల్ లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునేందుకు లాగిన్ కాగా 3780 మంది ప్రక్రియ పూర్తయిందన్నారు. ప్రజలు స్వీయ గణనలో సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.



## ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ సూచనలు

**కల్వకుర్తి మే 7 (నినాదం):** కల్వకుర్తి మండలంలో మార్చాల గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశమై పలు సూచనలు సలహాలు చేసిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కూలీలు చేసే పని విధానం , పని గంటలు మరియు ఎండ తీవ్రత వల్ల నష్టం కలగ కుండా మంచి నీటి సౌకర్యం కల్పించాలి అని అదేవిధంగా కూలీలకు పని చేస్తున్నపుడు ఎలాంటి నష్టం జరగకుండా కలగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి అని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కార వేదిక ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక

**వైరా మే 7 (నినాదం):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఒక అద్భుత కార్యక్రమం అని, అనేక సమస్యల పరిష్కారానికి వేదిక నిలుస్తోందని వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావుల పేర్కొన్నారు. గురువారం వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందజేశామన్నారు. విద్యుత్ శాఖ ఏఈ పాలేటి సాయి మాట్లాడుతూ తమ శాఖ సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ టెక్నికల్ ఏవో అనిల్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ పావని, ఏఈవోలు సైదులు, మేడా రాజేష్, వెంకట నరసయ్య, ఆలూరి వాసంతి,వెంపటి కీర్తి పలువురు సర్పంచులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**వైరా మే 7 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కుమారుడు నాయుడు వరుణ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం వైరా బస్టాండ్ లో ప్రయాణికులకు అరటి పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరుణ్ మిత్ర బృందం పలువురు పాల్గొన్నారు.

# జులకల్‌లో విద్యుత్ వారోత్సవాలు

**పాల్గొన్న విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు**

**గద్వాల ప్రతినిధి మే 7 (నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం లో జూలకల్ గ్రామంలో రైతు వేదిక నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో రైతు వారోత్సవాలు 4వ రోజులో భాగంగా పీఎం కుసుమ ఏ పథకం (సోలార్ పవర్ జనరేషన్) గురించి విద్యుత్ శాఖ అధికారి మండల ఏ ఈ నాగరాజు,మండల వ్యవసాయ టి.రాధ ఆధ్వర్యంలో ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం కుసుమ ఏ పథకం ద్వారా సోలార్ పంపుసెట్లు, బంజరు భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, 60% వరకు సబ్సిడీ రైతులకు ఇస్తున్నామని అన్నారు. పీఎంకుసుమా ఏ పథకం బెనిఫిట్స్ 1కాంపొనెంట్-ఏ రైతులు తమ భూమిలో 500 కె డబ్ల్యూ నుండి 2 ఎండబ్ల్యూ సోలార్ ప్లాంట్ పెట్టి, కరెంటును డిస్కమ్‌కు అమ్ముకోవచ్చని 2సబ్సిడీ:కేంద్రం 30% + రాష్ట్రం 30% = మొత్తం 60% సబ్సిడీ. ఆదాయం 25 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయం ఉంటుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ రాజు కె.వి. సత్య నారాయణ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు జి. రవీందర్ రెడ్డి, కె. విమల హెచ్.ఆర్.ఓ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# భారత జనగణనపై అవగాహన ర్యాలీ

**గద్వాల ప్రతినిధి మే 7 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో గురువారం దేశవ్యాప్తంగా ప్రారంభమైన "భారత జనగణన 2027" కార్యక్రమంలో భాగంగా అయిజ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రావు అధ్యక్షతన, మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నేతృత్వంలో మండల తహసీల్దార్ ఎన్. జ్యోతి తో కలసి మున్సిపాలిటీ కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల రూపకల్పనలోనూ, నిధుల కేటాయింపులోనూ జనాభా లెక్కలే ప్రామాణికమని. ఈసారి జనాభా గణనలో ప్రవేశపెట్టిన డిజిటల్ విధానంపై ప్రజలు అవగాహన పెంచు




కోవాలని కోరారు. ముఖ్యంగా ప్రజలు స్వయంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే 'సెల్ఫ్-ఎన్యుమరేషన్' విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటింటికి వచ్చే గణాంక అధికారులకు ప్రజలు నిజాయతీగా వివరాలు అందించాలని,తప్పుడు సమాచారం ఇవ్వరాదని అన్నారు. అనంతరం "తెలంగాణ జనాభా లెక్కలు - అభివృద్ధికి మార్గం" అనే నినాదంతో రూపొందించిన వాల్ పోస్టర్లను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, రెవెన్యూ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పిఠాపురం టిడిపిలో మార్పులు

**టిడిపి ఇన్‌ఛార్జ్‌గా వర్మకు ఉద్వాసన**

**అమరావతి, మే 7 (నినాదం):**

పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతల్లో ఆ పార్టీ హై కమాండ్ మార్పు చేసింది. ప్రస్తుత ఇన్‌చార్జ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ నియామకంపై కసరత్తును టీడీపీ హై కమాండ్ ప్రారంభించింది. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధిష్ఠానం స్పష్టం చేసింది. ఈ విషయంపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పలురకాల సమీకరణాలతో టీడీపీలో మార్పులు జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. చివరగా పార్టీ బాగుండేలా హై కమాండ్ చూడాలని అన్నారు.

# ప్రజా సమస్యలకు వందశాతం పరిష్కారం

**సమిష్టి కృషితో ప్రజలకు జవాబుదారీతనం.. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు**

**సింగపూర్ పాలనా విధానంపై అధ్యయనం.. మోడల్‌గా ఓ జిల్లాలో అమలు చేసి చూద్దాం: కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**అమరావతి, మే 7 (నినాదం):**

ప్రజా సమస్యలను వంద శాతం పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. సచివాలయంలో ఏడో విడత కలెక్టర్ల సదస్సులో అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందరం సమష్టిగా పని చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. సరిగా పరిపాలించకపోతే ప్రజలు ఆమోదించే అవకాశం లేదని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైందన్నారు. 'ప్రజా సంతృప్తే నాకు కొలమానం. ప్రస్తుతం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారి మళ్లించింది. దీంతో కేంద్రం నిధులు ఇవ్వడం ఆపేసింది. పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. అభివృద్ధి లేకుంటే సంపద లేదు.. సంపద లేకుంటే సంక్షేమం లేదు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో



కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు.మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సింగపూర్‌లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయని చెప్పారు. సింగపూర్‌లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దామని అన్నారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. 'నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్తాం.. ఈ విధానం నేటి నుంచి నాతో మొదలవుతుంది' అని సీఎం పేర్కొన్నారు. బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ.. వారానికో శంకుస్థాపన జరుగుతోందన్నారు. వేగంగా పనిచేయాలని.. అంతే వేగంగా అభివృద్ధి చూపించాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగన్‌కే పరిమితం కాకూడదన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరతను అధిగమించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలని తెలిపారు. కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశానని... ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చామని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా

**Anakapally - Gullapallivari Street**

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **08.08.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, D.no:13-13-11
Manohar Complex, Chinthavari Veedhi,
Revenue Ward-15, Anakapalli District,
Andhra Pradesh, Pin - 531001.
Phone No : 9633570927, 9666619692.
Email id : mgana2149@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

**ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ**

**అమరావతి, మే 7 (నినాదం):**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను



సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

## విశాఖ బీచ్ రోడ్‌లో అల్లూరి స్ఫూర్తి యాత్ర

**యాత్రలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు మాధవ్**

**విశాఖపట్నం, మే 7 (నినాదం):**

స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన విప్లవ నాయకుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో 'అల్లూరి స్ఫూర్తి యాత్ర' నిర్వహించారు. గురువారం ఉదయం విశాఖ బీచ్ రోడ్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి భారీ సంఖ్యలో కార్లు, బైక్‌లతో ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అల్లూరి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్ర ఆయన జీవితం, పోరాటం సంబంధిత ప్రాంతాల మీదుగా సాగింది. బ్రిటిష్ వారు అల్లూరి సీతారామరాజును బంధించిన మంప గ్రామం మీదుగా, ఆయనను కిరాతకంగా కాల్చి చంపిన రాజేంద్రపాలెం ప్రాంతాన్ని బీజేపీ నేతలు సందర్శించనున్నారు. అక్కడ నుంచి అల్లూరిని ఆంగ్లేయులు



సమాధి చేసిన కె.డి.పేట చేరుకొని ఘన నివాళులు అర్పించనున్నారు.

## ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా?

**లోకేశ్ ఆసక్తికర పోస్ట్**

**అమరావతి, మే 7 (నినాదం):**

సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్.. అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎసఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో



పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎసఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

## కోరుట్లలో ఆర్టీఏ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, మే 7 (నినాదం)**

కోరుట్ల పట్టణంలో రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) ఆఫీస్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సచివాలయంలోని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కోరుట్ల పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఈ కార్యాలయ నిర్మాణం కోసం అందుబాటులో ఉందన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి (ఆర్టీఏ) కార్యాలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. నిధుల మంజూరుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు పత్రిక విలేకరులకు టెలిఫోన్ ద్వారా తెలిపారు. నిధుల మంజూరు సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.



# రోగులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

**వైద్య సేవలతో పాటు పరిపాలనపైనా వైద్యులు దృష్టి పెట్టాలి: కలెక్టర్ దివాకర టిఎస్**

**రోగులతో మర్యాదగా వ్యవహరించాలి: వైద్యులకు కలెక్టర్ సూచన**

**ఖమ్మం ప్రతినిధి, మే 7 (నినాదం )**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పేర్కొన్నారు. వైద్యులు వైద్య సేవలతో పాటు పరిపాలనా బాధ్యతలపైనా సమర్థంగా దృష్టి పెట్టాలని సూచించారు. రోగులు, వారి బంధువులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఆసుపత్రుల్లో "డాక్టర్ అందుబాటులో లేరు" అనే పరిస్థితి ఎక్కడా రాకూడదని స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న రోజువారీ ఓపీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలు, అత్యవసర వైద్య సేవల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రుల్లో పనిచేయని వైద్య పరికరాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి పనితీరుపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ దృష్ట్యా ప్రతి పీహెచ్‌సీలో అవసరమైన ల్యాబ్ పరీక్షా సామగ్రి, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలి





పారు. జిల్లాలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు అదనంగా ఒక 108 వాహనం, రెండు 102 వాహనాలు అవసరమని అధికారులు సమావేశంలో వివరించారు. పాము కాటు నివారణ మందులు అన్ని పీహెచ్‌సీల్లో తగిన నిల్వలో ఉన్నాయని తెలిపారు. ప్రతి గర్భిణీకి వంద శాతం ఏఎన్‌సీ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిం చారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలని సూచిస్తూ, 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల తల్లిదండ్రులను ఆశా కార్యకర్తలు స్వయంగా కలిసి అవగాహన కల్పించాలని తెలిపారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్‌సీడీతో పాటు ఇతర ఆరోగ్య సూచికలపై పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.ఖమ్మం జిల్లాపై ప్రజల అంచనాలు అధికంగా ఉన్నాయని, వాటిని అందరూ సమిష్టిగా నెరవేర్చాలని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని, ఒక వైద్యుడు డ్యూటీ ముగించేముందు మరో వైద్యుడు విధుల్లో చేరిన తర్వాతే వెళ్లాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అనవసర గందరగోళానికి తావులేకుండా సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రులకు అవసరమైన ప్రాథమిక ఫర్నిచర్‌ను పూర్తిగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది రోగులతో ఓర్పుగా, మృదువుగా మాట్లాడాలని, కఠిన పదజాలం ఉపయోగించకుండా సేవాభావంతో వ్యవహరించాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ.... ఆసుపత్రుల్లో అవసరమైన మరమ్మతులు, ఫర్నిచర్‌కు సంబంధించిన అంచనాలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. లక్ష రూపాయల లోపు వ్యయంతో ఉండే ప్రతిపాదనలకు కొటేషన్ ద్వారా నేరుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డీఎంహెచ్‌ఓ చందు నాయక్, ఎన్‌సీడీ పీవో డాక్టర్ అరుణాదేవి, డీఐఓ డాక్టర్ పి.సంపత్, ఐడీఎస్పీ పీవో డాక్టర్ ఐ.మోత్యా, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు

**పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా ప్రతినిధులు**

**గద్వాల ప్రతినిధి మే 7 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో సర్ మ్యాపింగ్ తక్కువగా నమోదు అయినందున అయిజ మున్సిపాలిటీకి సంబంధించిన పి ఎస్ నెం 64 నుండి 89 వరకు ఉన్న బూతు స్థాయి అధికారులకు గురువారం ఉదయం 10:30 గంటలకు తాసిల్దార్ కార్యాలయం నందు సర్ పై వివిధ రాజకీయ నాయకులకు ప్రజా ప్రతినిధులకు మండల తహసిల్దార్ ఎన్.జ్యోతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతవరకు బిఎల్ఓ యాప్ లో ఉన్న అన్ మ్యాప్ ఓటర్ లిస్టులను బిఎల్ఓ లకు అందజేసి వారికి ఏ విధంగా మ్యాప్ చేయాలో సలహాలు సూచనలు తెలియజేశారు ప్రతి బూతు స్థాయి అధికారికి వారికి ఇచ్చిన అన్ మ్యాపు లిస్టులో ఉన్న ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి వారు 2002 సంవత్సరంలో ఎక్కడ ఓటు వేశారు కనుక్కొని వారి యొక్క ఓటర్ ఎపిక్ నంబరు మరియు వారికి ఇచ్చే సమాచారం నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్తగా ఓటరు నమోదు చేసుకునేవారు బి ఎల్ ఓ దగ్గర బి ఎల్ ఓ యాప్ లో ఫామ్ -6 మీ కొత్త ఓటు నమోదు చేసుకోండి కొత్తగా పెళ్లి అయిన వారు బూత్ లెవెల్ ఆఫీసర్ దగ్గర దగ్గర బి ఎల్ ఓ యాప్ లో ఫామ్ -8 నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి మధు మాస్టర్, కాంగ్రెస్ పార్టీ నుండి రాఘవేంద్ర గౌడ్, బిజెపి పార్టీ నుండి నరసింహ, భీమ్సేన్ రావు, డి.ఎస్.పి నుండి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం, మే 7 (నినాదం ):**

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగేందర్ చింతగుర్తి గ్రామంలో ధరవెల్లి వర్షిత ఇటీవల మరణించగా వారి తల్లీతండ్రులను పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు సుధగాని గోపయ్య. ఉపసర్పంచ్ పేరాపాక భారత్. ముత్తయ్య. కొండలు బుచ్చలు లాలు. శ్రీను. నరేష్ తదితరులు పాలుగోన్నారు.

## డిమాండ్ ఉన్న, లాభదాయకమైన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**సంగారెడ్డి బ్యూరో , మే 7 (నినాదం)**

ప్రస్తుత మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులు డిమాండ్ ఉన్న, లాభదాయకమైన పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4 నుంచి నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రం సమీపంలోని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయ, విద్యుత్, రెడ్‌కో శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తమ భూములకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుని సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ అవసరాలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు అవగాహన పెంపొందించుకుని పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేయాలని సూచించారు. వ్యవసాయంలో పంటల సాగుతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై కూడా రైతులు దృష్టి పెట్టాలని చెప్పారు. వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పీఎం కుసుమ్ కాంపోనెంట్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని రైతులు నిరంతర ఆదాయం పొందేలా ముందుకు రావాలని సూచించారు. సహజ వనరులను సమర్థంగా వినియోగించుకునే దిశగా రైతులు అడుగులు వేయాలన్నారు.అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు మంచి లాభదాయకమైన పంట అని, భూమి, బోరు సౌకర్యం ఉంటే సరిపోతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నందున రైతులు ఈ పంట సాగుపై దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పలు వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయానికి సంబంధించి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఏ పంటలు సాగు చేస్తున్నారని, ఎన్ని ఎకరాలు ఉంది, బోరు సౌకర్యం ఉందా అని ఆరా తీశారు. ఐదు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు రైతు తెలుపగా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. జహీరాబాద్, సదాశివపేట, వట్‌పల్లి ప్రాంతాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కొందరు రైతులు కోరగా, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న డ్రోన్లు, కట్టర్లు, స్ప్రేయర్లు తదితర వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల వద్ద పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రెడ్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు పీఎం కుసుమ్ కాంపోనెంట్ పథకం గురించి , ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, రెడ్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు, ఏవోలు, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన రెండు, మూడు లక్షల కోట్ల ప్రభుత్వ భూములు, కుంటలు స్వాధీనం

**నల్లగొండ జిల్లా నుండి ఫిర్యాదులు**

**హైడ్రా కమిషనర్ ఎ. రంగనాథ్**

**మిర్యాలగూడ మే 7(నినాదం)**



హైద్రాబాద్ పరిసరాల్లో అన్యాక్రాంతమైన సుమారు 2నుండి 3లక్షల కోట్ల ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని హైడ్రా కమీషనర్ ఎ.రంగనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి అతిధిగృహంలో విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు రూ.లక్ష కోట్ల విలువైన చెరువులు, ప్రభుత్వ భూములు సుమారు 2,100 ఎకరాలు కాపాడామని రంగనాథ్ అన్నారు. ఉపగ్రహ, సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నామని ఆయన అన్నారు. హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న చెరువులు, కుంటలు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాగా ఆక్రమణదారులు ఎంతటి వారైనా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్, కాంగ్రెస్, ప్రతిపక్షాలకు చెందిన ఆక్రమణలను తొలగించామని, స్వాదీనం చేసుకున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 25 చెరువులు స్వాధీనం చేసుకుని పునరుద్దరించామన్నారు. మరో వంద చెరువులను గుర్తించామని, స్వాదీనానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు, ప్రభుత్వం సంకేతమివ్వగానే స్వాధీనం చేసుకుంటామని ఆయన అన్నారు. స్వాధీనం చేసుకున్న భూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు ఆహ్లాదం కల్పించే ఫిజికల్ ఫిట్నెస్ పార్కులు, వాకింగ్ ట్రాక్ నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. చట్టబద్దత ఉన్న హైడ్రా హై కోర్టు ఇచ్చిన సూచనల మేరకే ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. ఇటీవల అమిన్ పూర్ లో ముఖిమ్ సంధ్య, శ్రీధర్ రావు, మల్లారెడ్డి భూములను కూడ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైద్రాబాద్ లో ఇప్పటివరకు 30,000 ఫిర్యాదులు వచ్చాయని జిల్లాల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లాల్లో కూడ హైడ్రా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

# తమిళనాడు రాజకీయ సమరం
## రాజ్యాంగ విచక్షణాధికారాలకు పరీక్షా సమయం

**తమిళ రాజకీయం.. అనిశ్చితికి నిలయం!... ద్రవిడ కోటలో సంక్షోభం.. గవర్నర్ నిర్ణయంపైనే సర్వం!**

**తమిళనాడు రాజకీయ యవనికపై ప్రస్తుతం ఆవిష్కృతమవుతున్న పరిణామాలు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా, భారత రాజ్యాంగ వ్యవస్థలోని మౌలిక సూత్రాలను, గవర్నర్ విచక్షణాధికారాల పరిధిని పునఃసమీక్షించుకోవాల్సిన ఆవశ్యకతను దేశవ్యాప్తంగా గుర్తు చేస్తున్నాయి. సుమారు ఐదు దశాబ్దాల పాటు ద్రావిడ రాజకీయ దిగ్గజాల నీడలో సాగిన తమిళనాడు, నేడు ఒక అనిశ్చిత రాజకీయ సంధి కాలంలో నిలిచింది. 234 స్థానాలున్న అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ ఏ పార్టీకీ దక్కకపోవడం, త్రిశంకు స్వర్గం అసెంబ్లీ ఏర్పడటం ఒక ఎత్తయితే, అతిపెద్ద పార్టీగా అవతరించిన డీవీకే (తమిళ వెట్రి కళగం) పట్ల గవర్నర్ రాజేంద్ర అవలంబిస్తున్న వైఖరి మరో రాజకీయ ప్రకంపనకు వేదికైంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడమా లేక సంఖ్యాబలం ప్రాతిపదికన స్థిరత్వాన్ని వెతకడమా అనే మీమాంసలో రాజ్యాంగ బద్ధమైన గవర్నర్ వ్యవస్థ చిక్కుకోవడం ఇక్కడ ప్రధానాంశం.**

చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే, 1967లో సి.ఎన్. అన్నాదురై నేతృత్వంలో డీఎంకే జైత్రయాత్ర ప్రారంభమైన నాటి నుండి తమిళ రాజకీయాలు భావోద్వేగాలకూ, ద్రావిడ అస్తిత్వానికీ ప్రతీకలుగా నిలిచాయి. కరుణానిధి, ఎంజీఆర్, జయలలిత వంటి మేరునగ సమానమైన నాయకులు రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలారు. అయితే, వారి నిష్క్రమణ తర్వాత ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీ చేసే క్రమంలో సినీ గ్లామర్, సామాజిక స్పృహ కలగలిసిన కొత్త శక్తులు ఉద్భవించాయి. ఈ క్రమంలోనే దళపతి విజయ్ స్థాపించిన డీవీకే పార్టీ, యువతను ఆకర్షించడమే కాకుండా, ఈ ఎన్నికల్లో ఏకంగా 108 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించడం విశ్లేషకులను సైతం విస్మయానికి గురిచేసింది. డీఎంకే 79, అన్నాడీఎంకే 34, గణాంకాలను చూస్తే, ఓటర్ల తీర్పు ఏ ఒక్కరికీ అధికారాన్ని కట్టబెట్టలేదని స్పష్టమవుతోంది. ఇక్కడే మేజిక్ ఫిగర్ 118 కి, డీవీకే సాధించిన 108 కి మధ్య ఉన్న 10 స్థానాల అంతరం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి కేంద్ర బిందువైంది. విజయ్ పార్టీకి కాంగ్రెస్ సాధించిన 5 సీట్ల సహకారాన్ని రాష్ట్ర కాంగ్రెస్ స్పష్టం చేసింది..దీనితో విజయ్ కి 113 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తేలింది.

గవర్నర్ రాజేంద్ర వ్యవహారశైలిపై జరుగుతున్న చర్చలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 అత్యంత కీలకం. ముఖ్యమంత్రి నియామక అధికారం గవర్నర్‌కు ఉన్నప్పటికీ, అది కేవలం వ్యక్తుల ఇష్టాయిష్టాలపై కాకుండా రాజ్యాంగ సంప్రదాయాలపై ఆధారపడి ఉండాలి. అతిపెద్ద పార్టీగా నిలిచిన విజయ్‌ను ఆహ్వానించడానికి ముందే 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు జాబితాను సమర్పించాలని గవర్నర్ షరతు విధించడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, అస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం వల్ల గుర్రపు వ్యాపారానికి (Horse-trading) ఆస్కారం ఉంటుందని, అందుకే గవర్నర్ ముందస్తుగా మద్దతు కోరడం సమర్థనీయమని అంటున్నారు. కానీ, ప్రజాస్వామ్యవాదులు దీనిని మరో కోణంలో చూస్తున్నారు. 1996లో కేంద్రంలో బీజేపీకి 161 స్థానాలు మాత్రమే వచ్చినప్పటికీ, అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ అతిపెద్ద పార్టీగా అటల్ బిహారీ వాజపేయిని ఆహ్వానించి, సభలో మెజారిటీ నిరూపించుకోవాలని కోరారు. ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయినా, అది ఒక ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య సంప్రదాయానికి నాంది పలికింది.

భారత రాజకీయ చరిత్రలో ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు గవర్నర్ల నిర్ణయాలు తరచుగా వివాదాస్పదమయ్యాయి. 2018 కర్ణాటక ఎన్నికల తర్వాత 104 స్థానాలతో బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినప్పుడు, కాంగ్రెస్-జేడీఎస్ కూటమికి మెజారిటీ ఉన్నప్పటికీ గవర్నర్ వజుభాయ్ వాలా యడియూరప్పకు అవకాశం ఇవ్వడం పెద్ద దుమారం రేపింది. చివరికి సుప్రీంకోర్టు జోక్యంతో 24 గంటల్లోనే ఫ్లోర్ టెస్ట్ జరిగి ప్రభుత్వం పడిపోయింది. అదే సమయంలో గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా ఉన్నా, ఎన్నికల అనంతర కూటములకు (Post-poll alliances) ప్రాధాన్యతనిచ్చి బీజేపీకి అవకాశం కల్పించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ వైరుధ్యాలే ఇప్పుడు తమిళనాడు గవర్నర్ నిర్ణయంపై అనుమానాలకు తావిస్తున్నాయి. గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్రంలోని అధికార పార్టీకి ఏజెంట్‌గా కాకుండా,




రాజ్యాంగ రక్షకుడిగా వ్యవహరించాలని సర్కారియా కమిషన్ గతంలోనే నొక్కి చెప్పింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, మెజారిటీ ఉందో లేదో తేల్చాల్సింది రాజ్‌భవన్‌లోని మూసి ఉన్న గదుల్లో కాదు, శాసనసభ వేదికపైనే అని 1994 నాటి ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది.

తమిళనాడులో ఇప్పుడు నెలకొన్న అనిశ్చితికి కేవలం సంఖ్యలే కారణం కాదు, అక్కడ ఉన్న రాజకీయ సమీకరణాలు కూడా అత్యంత సంక్లిష్టమైనవి. 108 స్థానాలు సాధించిన విజయ్, మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకోవడం అసాధ్యమేమీ కాదు. అయితే, దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న డీఎంకే, అన్నాడీఎంకే వంటి పార్టీలు ఒక కొత్త శక్తిని సులువుగా అధికార పీఠం ఎక్కనిస్తాయా అన్నది అసలు ప్రశ్న. అన్నాడీఎంకే సాధించిన 34 స్థానాలు ఇప్పుడు కింగ్ మేకర్ పాత్రను పోషించేలా కనిపిస్తున్నాయి. ఒకవేళ డీవీకే అధికారంలోకి వస్తే తమ ఉనికికే ప్రమాదమని భావించే పాత ద్రావిడ పార్టీలు, లోపాయికారీ ఒప్పందాలతో విభిన్న ఎత్తుగడలు వేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్ 'స్థిరత్వం' అనే సాకుతో నిర్ణయాన్ని జాప్యం చేయడం డీవీకే మద్దతుదారుల్లో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ఇది ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన అతిపెద్ద పార్టీని అవమానించడమేనని వారు వాదిస్తున్నారు.

రాజ్యాంగ నిపుణులు సూచిస్తున్నట్లుగా, పుంచి కమిషన్ మార్గదర్శకాలను గమనిస్తే.. హంగ్ అసెంబ్లీ ఏర్పడినప్పుడు గవర్నర్ అనుసరించాల్సిన క్రమం స్పష్టంగా ఉంది. మొదటి ప్రాధాన్యత ఎన్నికలకు ముందు ఏర్పడిన కూటమికి (Pre-poll alliance) ఇవ్వాలి. రెండో ప్రాధాన్యత అతిపెద్ద పార్టీకి (Single Largest Party), మూడోది ఎన్నికల అనంతరం ఏర్పడే సుస్థిర కూటమికి ఇవ్వాలి. కానీ తమిళనాడులో ఎన్నికల ముందు బలమైన కూటములు లేకపోవడంతో సహజంగానే అతిపెద్ద పార్టీకి అవకాశం దక్కాలి. గవర్నర్ రాజేంద్ర మద్దతుదారుల జాబితా అడగడం ద్వారా రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారాన్ని పరిమితికి మించి వాడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెజారిటీ నిరూపణకు సభలో అవకాశం ఇవ్వకుండానే బయట సంఖ్యలు చూపాలని కోరడం, పరోక్షంగా ఇతర పార్టీలకు చక్రం తిప్పే సమయాన్ని ఇవ్వడమే అవుతుందనే ఆందోళన రాజకీయ వర్గాల్లో నెలకొంది.

ఈ సంక్షోభం కేవలం అధికారం గురించి మాత్రమే కాదు, తమిళుల ఆత్మాభిమానానికి మరియు కేంద్ర-రాష్ట్ర సంబంధాలకు సంబంధించిన అంశం కూడా. తమిళనాడు ప్రజలు ఎప్పుడూ స్వతంత్ర భావజాలంతో వ్యవహరిస్తారు. కేంద్రం నుండి నియమితులైన గవర్నర్లు రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం చేసుకోవడాన్ని అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. గతంలో జయలలిత మరణం తర్వాత పన్నీర్ సెల్వం, ఎడప్పాడి పళనిస్వామి మధ్య జరిగిన పోరులో కూడా అప్పటి గవర్నర్ల పాత్ర వివాదాస్పదమైంది. ఇప్పుడు విజయ్ వంటి యువ నాయకుడి విషయంలో గవర్నర్ తీసుకునే ప్రతి అడుగు చరిత్రలో నిలిచిపోతుంది. ఒకవేళ డీవీకే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, కర్ణాటక లేదా మహారాష్ట్ర ఉదంతాల తరహాలో సుప్రీంకోర్టు తక్షణమే బల పరీక్ష (Floor Test) నిర్వహించాలని ఆదేశించే అవకాశం మెండుగా ఉంది. ఇది గవర్నర్ వ్యవస్థకు నైతిక ఇబ్బందిని కలిగించవచ్చు.

సమాఖ్య వ్యవస్థలో గవర్నర్ పాత్ర ఒక సమతుల్యకర్తగా ఉండాలి. రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమవ్వకుండా చూడటమే తప్ప, రాజకీయ ప్రయోజనాల కోసం



అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదు. ప్రస్తుతానికి 108 మంది ఎమ్మెల్యేలతో ఉన్న విజయ్, స్వతంత్రులు మరియు చిన్న పార్టీల మద్దతు కోసం చర్చలు జరుపుతున్నారు. మరోవైపు డీఎంకే, అన్నాడీఎంకేలు కూడా తెరవెనుక మంతనాలు సాగిస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు లేదా డీవీకేను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ రాజకీయ చదరంగంలో గవర్నర్ తన విచక్షణాధికారాన్ని ప్రజాస్వామ్యయుతంగా వినియోగిస్తారా లేదా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనప్పటికీ, తమిళనాడు రాజకీయ చరిత్రలో ఈ ఎన్నికలు ఒక నూతన అధ్యాయాన్ని లిఖించాయి. అధికారం ఎవరికి దక్కినా, ఈ హంగ్ అసెంబ్లీ మరియు గవర్నర్ వ్యవహార శైలిపై జరుగుతున్న చర్చ భవిష్యత్తులో భారత రాజ్యాంగ విచక్షణాధికారాల పరిధిని నిర్దేశించే ఒక మైలురాయిగా మిగిలిపోతుంది. అంతిమంగా ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుకు మించినది ఏదీ లేదు, ఆ తీర్పును గౌరవించే దిశగా రాజ్యాంగ సంస్థలు పనిచేయాల్సిన అత్యవసర స్థితి నేడు తమిళనాడులో నెలకొంది. స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు సంప్రదాయాలను అనుసరించడమే సంక్షోభ నివారణకు ఏకైక మార్గం.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

---

సంపాదకీయం

# ధాన్యం కొనుగోళ్లలో దబాయింపులు !

ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్లు అన్నది ఓ పజిల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని ఆయా రాష్ట□ల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట□లనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్లు పెద్ద ఎత్తున ఎక్కడా కానరావడం లేదు. దీనికితోడు అకాల వర్షాం రైతుల నెత్తిన పిడుగు పడేసింది. ఇటీవలి అకాల వర్షం నిండా ముంచింది. అన్నదాత రెక్కలకష్టాన్ని నీళ్ల పాల్జేసింది. ఉభయ తెలుగు రాష్ట□ల్లో పలుప్రాంతాల్లో పడిన వర్షం దాటికి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. పలు గ్రామాల్లో తీవ్రమైన గాలులతో అకాల వర్షం కురవడంతో మంథని మార్కెట్ యార్డుతోపాటు ఆయా మండలాల్లోని వ్యవసాయ ధాన్యమంతా మట్టిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పదిహేను రోజుల కిందటే కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్న తరుణంలో కోలుకోలేని దెబ్బతీసింది. కొనుగోళ్లు వేగంగా చేస్తే తమ ధాన్యం తడిసేది కాదని కుప్పల చుట్టూ వర్షం నీటిని చూపిస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. తడిసిన ధాన్యాన్ని మంత్రులు, అధికారులు పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ□ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అసలు ధాన్యమే కొనడం లేదని తెలంగాణలో బిఆరఎస్ ఆరోపిస్తోంది. మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు కుప్పలవి□దే ప్రాణాలు వదిలిన ఘటనలు చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బిఆరఎస్ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎపిలో కూడా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతు న్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెబుతున్నారు. మరి లోపం ఎక్కడో తెలియడం లేదు. కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్చడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు. పంటులు బాగానే పండుతున్నాయి. గోదాముల్లో పుల్లుగా ఉంటున్నాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి పరిష్కరించే చిత్తశుద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో కానరావడం లేదు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట□ల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట□ల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగ దారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేవి□ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు? మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే. పంజాబ్, హర్యానాల్లో గోధుమలు బాగా పండిస్తారు. గోధుమల ధర తగ్గితే సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్‌పీ కంటే తక్కువగానే ఉంది. గత సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024`25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో వి□నమేషాలు లెక్కిస్తున్నారు. లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరి స్తుంటారు. దేశంలో ప్రతి పంట పరిస్థితి ఇలాగే ఉంది. ఉభయ తెలుగు రాష్ట□ల్లో వరి, మక్క రైతులు నాన కష్టాలు పడుతున్నారు. దీనికంతటికి కొనుగోలు విధానాలు, మద్దతు ధరల విధానాలు సక్రమంగా లేకపోవడమే అని గుర్తించాలి. దీనిని సంస్కరిస్తే తప్ప రైతులకు, వినోగదారులకు మనశ్శాంతి ఉండదు.

---

### గోధుమ
# ధరల పతనం
## పిండి ధరలు మాత్రం పైపైకి

న్యూఢిల్లీ : గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట□ల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధాన మిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది.

---

# రచనలో సవ్యసాచి.. బోధనలో మార్గదర్శి

**జీవితాన్ని కాచి వడబోసిన తీరు ఆయన రచనలో కనబడుతుంది... రాయడమే కాదు సాహిత్య కార్యక్రమ కార్య నిర్వహణలో కూడా ఆయన దీక్షాదక్షత ఎన్నదగింది. తనువంత తెలంగాణ సోయితో, రక్తగత మైన సృజనాభిలాషతో కనిపించే సతత హరిత సాహిత్య విద్వన్మణి డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్.**

మెదక్ జిల్లా నార్సింగ్ లో 1965 జూలై 7వ తేదీన బెల్లంకొండ భారత లక్షి , నరసింహచారి దంపతులకు సంపత్ కుమార్ జన్మించారు. ఎంఏ తెలుగు పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి '20వ శతాబ్దపు మెదక్ జిల్లా రచయితల సాహిత్యం- వివిధ ధోరణులు' అన్న అంశంపై పిహెచ్ డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం పొంది విద్యార్థులను రచయితలుగా ప్రోత్సహించారు. పిల్లలతో రచనలు చేయించారు. పాఠశాల గోడ పత్రిక ద్వారా ఎంతోమంది విద్యార్థులను రచయితలుగా తయారు చేసి కథలు, కవిత్వం వారిచేత రాయించారు. డాక్టర్ భూపాల్, డాక్టర్ వి ఆర్ శర్మలతో కలిసి తెలంగాణ బాల సాహిత్య పరిషత్ ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మెదక్ జిల్లా నుంచి బాలల రచనలు ఎక్కువ సంఖ్యలో రావడానికి ఆయన కీలకంగా కృషి చేశారు. కవిగా, రచయితగా, విమర్శకునిగా, సంపాదకుడిగా, పాఠ్య పుస్తక రచయితగా బహుముఖ ప్రజ్ఞను కనబరిచి సంపత్ కుమార్ పేరు పొందారు. తెలంగాణ బాల సాహిత్య పరిషత్తు,తెలంగాణ రచయితల వేదికలలో కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. బాలల కోసం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టారు. రచనల చెరువు సాహితీ బులిటెన్లకు సంపాదకులుగా వ్యవహరించారు. 'ఒక వేకువ కోసం' అన్నది ఆయన తొలి కవితా సంకలనం. తెలంగాణ స్ఫూర్తి ప్రదాతలైన కేవల్ రేషన్, వేముగంటి నరసింహచార్యులు జీవిత జీవిత కథలను పుస్తకాలుగా అందించారు.అవధాని గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మోనోగ్రాఫ్ ను ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమీ వారి కోసం ఆయన రూపొందించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ద్వారా మెదక్ జిల్లా సాహిత్య చరిత్రను రచించారు. కవివారం, తెలంగాణ రచయితల వేదిక సోయికి, సంపాదకులుగా వ్యవహరించారు. సాహిత్య రంగంలో ఎంతో పేరొందిన 'నూరు పూలు 'ఆయన సంపాదకత్వంలోనే వెలవడింది. ఎన్నో సాధికారికమైన పరిశోధనాత్మక వ్యాసాలను రచించి అనేక సదస్సులలో ఆయన పత్ర సమర్పణలు చేశారు. మల్లెపూల వాన, బాల్యం బతుకు కథలు వంటి రచనలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. 'మెతుకు కథ'లకి సంపాదకత్వం వహించారు.జన సాహితి, మంజీర కళా సమితి, సింగిడి వంటి సంస్థల ఆవిర్భావాలకు తోడ్పడ్డారు. పలు ప్రముఖ సాహిత్య,సాంస్కృతిక సంస్థల పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. బి ఎస్ రాములు కథాపురస్కారం, గుర్రం జాషువా అవార్డు, బసవేశ్వర పురస్కారం, డాక్టర్ మాడ నాగభూషణం సాహితీ పురస్కారం, సుదర్శనం హనుమాండ్లు స్మారక పురస్కారం, లైన్స్ క్లబ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఎంతో విలువైన సాహిత్యాన్ని అందించిన డాక్టర్ సంపత్ మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయునిగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందారు. సాహిత్య, బోధనా రంగాలలో ఆయన కృషి అనితర సాధ్యమైంది.



**( 8 మే సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రఖ్యాత కవి, రచయిత డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్ ఉద్యోగ విరమణ అభినందన సత్కారం జరుగుతున్న సందర్భంగా ఈ వ్యాసం....)**

**-- డా. తిరునగరి శ్రీనివాస్**
**9441464764**

---

# అభివృద్ధి ముసుగులో అణచివేత!

### శ్రమజీవుల గొంతు కోస్తున్న నూతన కార్మిక చట్టాలు

భారతదేశాన్ని అంతర్జాతీయ తయారీ కేంద్రంగా మారుస్తామన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు తెస్తున్న కార్మిక సంస్కరణలు, వాస్తవానికి కార్మికుల హక్కుల సమాధిపై నిర్మిస్తున్న కార్పొరేట్ కోటలుగా కనిపిస్తున్నాయి. సంస్కరణలనేవి వ్యవస్థను మెరుగుపరచడానికి ఉండాలి కానీ, దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కనీస రక్షణ కవచాలను తొలగించడానికి కాకూడదు. ప్రస్తుతం కేంద్రం ప్రతిపాదించిన నాలుగు లేబర్ కోడ్‌లు పారిశ్రామికాభివృద్ధి పేరిట శ్రామిక వర్గాన్ని ఆధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్రగా పరిణమించాయి. ప్రజాస్వామ్య దేశంలో ఆర్థిక వృద్ధి అంటే కేవలం కంపెనీల బ్యాలెన్స్ షీట్లు పెరగడం కాదు, ఆ సంపద సృష్టిలో భాగస్వాములైన కార్మికుల జీవితాల్లో వెలుగు నిండటం. కానీ కేంద్రం వైఖరి మాత్రం దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది.ఈ నూతన సంస్కరణల్లో అత్యంత వివాదాస్పదమైన అంశం 'హైర్ అండ్ ఫైర్' (అవసరమైనప్పుడు తీసుకోవడం, వద్దనుకున్నప్పుడు తీసేయడం) విధానానికి చట్టబద్ధత కల్పించడం. గతంలో 100 మంది కార్మికులు ఉన్న పరిశ్రమలకు వర్తించే కఠిన నిబంధనలను, ఇప్పుడు 300 మంది కార్మికులు ఉన్న సంస్థలకు కూడా సడలించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? అంటే, దేశంలోని మెజారిటీ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే వేలాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత అనేది ఇకపై ఒక కల మాత్రమే. యజమాని ఇష్టానుసారంగా కార్మికులను తొలగించే అధికారం ఇవ్వడం వల్ల, కార్మికుడు తన హక్కుల కోసం గొంతు ఎత్తడమే మానేసే ప్రమాదకర స్థితి ఏర్పడింది. ఇది పారిశ్రామిక శాంతిని కాపాడటం కాదు, భయం నీడలో శ్రమను దోచుకోవడం.

మరోవైపు, కేంద్రం తెచ్చిన 'ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్' (నిర్ణీత కాలపరిమితి ఉద్యోగం) విధానం శాశ్వత ఉద్యోగాలనే భావనను పూర్తిగా తుడిచిపెట్టేలా ఉంది. ఒకప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగం దొరికితే జీవితానికి భరోసా ఉండేది. కానీ ఇప్పుడు ప్రతి ఉద్యోగిని కాంట్రాక్టు కార్మికుడిగా మార్చే ప్రక్రియ వేగవంతమైంది. దీనివల్ల పదవీ విరమణ ప్రయోజనాలు, గ్రాట్యుటీ, పెన్షన్ వంటి సామాజిక భద్రతలు యజమానులకు భారంగా మారి, కార్మికులకు దూరమవుతున్నాయి. ఈ విధానం వల్ల కార్మికుడు తన భవిష్యత్తు గురించి ప్రణాళికలు వేసుకోలేక, నిరంతరం అభద్రతా భావంతో కొట్టుమిట్టాడాల్సి వస్తోంది. ఇది దేశంలోని మధ్యతరగతి మరియు దిగువ మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక వెన్నెముకను విరిచే చర్య. ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న 'వ్యాపార సులభతర వాణిజ్యం' (Ease of Doing Business) సూచీలో అగ్రస్థానం కోసం శ్రామికుల కనీస హక్కులను పణంగా పెట్టడం అన్యాయం. నూతన కోడ్‌ల ప్రకారం, కార్మికులు సమ్మె చేసే హక్కును దాదాపుగా కోల్పోయారు. నోటీసు పీరియడ్లను అసాధారణంగా పెంచడం, యూనియన్ల గుర్తింపు ప్రక్రియలో సంక్లిష్టతలు తీసుకురావడం ద్వారా కార్మికుల సామూహిక బేరసారాల శక్తిని (Collective Bargaining) ప్రభుత్వం నీరుగార్చింది. యాజమాన్యాల వేధింపులను ప్రశ్నించే హక్కు లేని కార్మికుడు కేవలం ఒక జీవం లేని యంత్రంలా మారిపోతాడు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును హరించడం అంటే రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమే. ఇక అసంఘటిత రంగం మరియు వలస కార్మికుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న శీతకన్ను మరింత దారుణం. కరోనా కాలంలో వలస కార్మికుల కష్టాలను చూసిన తర్వాత కూడా, వారి కోసం ఒక బలమైన సామాజిక భద్రతా చట్రాన్ని నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైంది. కోట్లాది మంది గిగ్ వర్కర్లు, డెలివరీ ఏజెంట్ల జీవితాలను కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేశారు. కనీస వేతనం (Floor Wage) నిర్ణయంలో కూడా ప్రభుత్వం శాస్త్రీయతను విస్మరించి, కార్పొరేట్ లాబీయింగ్‌కు తలొగ్గింది. రోజురోజుకూ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోగా, ఉన్న చట్టపరమైన రక్షణలు కూడా తొలగిపోవడం కార్మికులను దారిద్ర్యంలోకి నెట్టేస్తోంది.

ఈ సంస్కరణల రూపకల్పనలో కేంద్రం అనుసరించిన ఏకపక్ష ధోరణి గమనించదగ్గది. కార్మిక సంఘాల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ, పార్లమెంటులో సరైన చర్చ లేకుండా ఈ చట్టాలను ఆమోదించుకోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. పెట్టుబడిదారులకు ఎర్ర తివాచీ పరచడం కోసం, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే శ్రామికుల రక్తాన్ని ధారబోయడం ఏ రకమైన అభివృద్ధి? ప్రభుత్వం దృష్టిలో అభివృద్ధి అంటే కేవలం స్టాక్ మార్కెట్లు పెరగడం, బడా పారిశ్రామికవేత్తల ఆస్తులు పెరగడమేనా? సామాన్య కార్మికుడి కడుపు మలమల మాడ్చే ఏ సంస్కరణ కూడా దేశానికి మేలు చేయదు.

కేంద్రం తన మొండి వైఖరిని వీడి, ఈ కార్మిక వ్యతిరేక కోడ్‌లను తక్షణమే సమీక్షించాలి. 'వ్యాపార సులభతరం' ఎంత ముఖ్యమో, 'కార్మికుడి భద్రత' కూడా అంతే ముఖ్యం. పెట్టుబడి మరియు శ్రమ అనేవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు. పెట్టుబడికి ఇచ్చే గౌరవం శ్రమకు ఇవ్వనప్పుడు ఆ వ్యవస్థ కుప్పకూలడం ఖాయం. కార్మికులను కేవలం లాభాల వేటలో సాధనాలుగా చూడటం మానేసి, వారిని భాగస్వాములుగా గుర్తించినప్పుడే నిజమైన పారిశ్రామిక విప్లవం సాధ్యమవుతుంది. లేనిపక్షంలో, ఈ అణచివేత ధోరణి పెను నిప్పుకణికలా మారి, దేశ ఆర్థిక వ్యవస్థను దహించివేసే ప్రమాదం ఉంది. శ్రమజీవుల ఆగ్రహం ఏ ప్రభుత్వానికైనా గండమేనని పాలకులు గుర్తించాలి.

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ 9848559863**

# బీజేపీ రౌడీయిజానికి తెలంగాణ వేదిక కాదు

## దాడులు, బెదిరింపులతో బీఆర్ఎస్‌ను అడ్డుకోలేరు : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక మే 7 (నినాదం) :** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, ప్రజాస్వామ్యంపై బీజేపీ బహిరంగ దాడులకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. "పట్టపగలు ఒక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరగడం సాధారణ ఘటన కాదు. ఇది తెలంగాణలో రౌడీ రాజకీయాలకు తెరలేపుతున్న ప్రమాదకర సంకేతం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడి, రాజకీయంగా కౌంటర్ ఇస్తే రౌడీలను పంపించి దాడులు చేయించడం బీజేపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. కేంద్ర హోం సహాయ మంత్రిగా ఉన్న చట్టాన్ని కాపాడాల్సింది పోయి, చట్టాన్ని చేతిలోకి తీసుకునేలా తన అనుచరులను ప్రోత్సహించడం సిగ్గుచేటని విమర్శించారు. "దేశంలో రాజ్యాంగం ఉందన్న విషయం మర్చిపోయారా..? ప్రశ్నిస్తే దాడులా..? విమర్శిస్తే రౌడీయిజమా..?" అంటూ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఇదే విధంగా స్పందించాలని అనుకుంటే బీజేపీ నేతలు రోడ్లపై తిరగలేరని, కానీ తమ పార్టీకి సంస్కారం, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉందని స్పష్టం చేశారు. "దాడులు చేసి గొంతులు నొక్కేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం. బీజేపీ గూండాగిరిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టే రోజు దగ్గర్లోనే ఉంది" అని హెచ్చరించారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారితో పాటు, వెనుకుండి ప్రోత్సహించిన వారిపై కూడా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ను డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఇలాంటి దాడులపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున కోరారు.

# కుత్బుల్లాపూర్ సమస్యలపై సీఎం సలహాదారుకు వినతిపత్రం



**కుత్బుల్లాపూర్, మే7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల పరిష్కారం, అభివృద్ధి కొరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# పేదల కల సాకారం : ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, మే 7(నినాదం):** ప్రతి జీవికి కూడు గూడు అనివార్యామని అది ప్రతి ఒక్కరి కలని ఆ కల ను నేవేర్చిన ఘనత ప్రభుత్వానిదని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురు వారం జిల్లా పరిధిలోని నవాబు పేట మండలం ఎక్ మామిడి లో ఇందిరమ్మ ఇళ్ళును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్దిదారులు ఇళ్ళు నిర్మిం చుకుని ఓ ఇంటివారు కావడం అభినందనీయమని అన్నారు. ఈ ఘనత ప్రభుత్వానికి దక్కు తోంద ని అన్నారు. ఇళ్ళు మంజూరైన వారందరు నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ నర్మదా మల్ రెడ్డి, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 11న సరూర్ నగర్ స్టేడియంలో మెగా జాబ్ మేళాలి

## 162 ప్రముఖ కంపెనీలు పాల్గొనే అవకాశం



**ఎల్ బినగర్, నినాదం:** తహసీల్దార్ పి. వేణుగోపాల్, సరూర్ నగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ **ఎల్ బినగర్, నినాదం:** యువజన సేవలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సరూర్నగర్ మండల తహసీల్దార్ పి. వేణుగోపాల్, సరూర్ నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ ఇరువురు కలిసి గురువారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 162 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఐటీ హెల్త్, ఇండస్ట్రియల్, ఫార్మా, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, సేవారంగం తదితర అనేక విభాగాలకు చెందిన సంస్థలు పాల్గొంటాయని చెప్పారు. https://satg.telangana.gov.in/prajapalana/ వెబ్ లింక్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఇరువురు అధికారులు నిరుద్యోగులకు సూచించారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజకీయ సన్యాసం తీసుకుంటాడు

## పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆగ్రహం





**వెల్దుర్తి, మే7 (నినాదం):** కేటీఆర్ కు పవర్ ఉంటేనే రాజకీయం చేస్తాడు పవర్ లేకుంటే రాజకీయం చేయలేదని వచ్చే ఐదు సంవత్సరాలలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే గెలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయ సన్యాసం తీసుకుంటాడని , కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి, ఆవుల రాజిరెడ్డి, ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, దిష్టిబొమ్మను దగ్ధం, చేశారు. కుటుంబం లో నీ పరిస్థితి బాగాలేదు. కాళేశ్వరం కల్వకుంట కుటుంబానికి ధన బాండారంగా మారిందన్నారు . తెలంగాణలో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తంగా చేశారని ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తప్పుడు వ్యాఖ్యలు చేసేసఖించబోమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తల్లారి మల్లేష్ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో సహా గృహిణి అదృశ్యం

## పిఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి



**జవహర్ నగర్, మే 7 (నినాదం):** పిల్లలతో సహా గృహిణి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బి జె ఆర్ నగర్ కు చెందిన రొయ్యల మహిమా రాణి (25) స్థానిక బిజిఆర్ కాలనీలో నివాసం ఉంటుంది. మహిమారాణి ఈనెల 7వ తేదీన కుమార్తె బ్లెస్సి కుమారుడు ప్రేమ్ జోష్వాతో ఉదయం 11 గంటలకు కారులో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిందని మహిమా రాణి గురించి చుట్టుపక్కల వెతికిన తెలిసిన వారి వద్ద వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు మహిమా రాణి తల్లి రొయ్యల లక్ష్మి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మన ఓటు.. మన హక్కు

## ఓటరు జాబితాలో ఓట్లు తొలగించకుండా చూడండి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 7(నినాదం) :** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132- జీడిమెట్ల డివిజన్ లోని ఎం.ఎన్. రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమ నిర్వాహణ, ప్రాముఖ్యత, పాటించవలసిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శక, కచ్చితమైన ఓటరు జాబితా రూపొందేలా ప్రతీ నాయకుడు, బిఎల్ఏలు పనిచేయాలని అన్నారు. 2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ (సర్) కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్ఏల, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. అనంతరం రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలే, అందుకు చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పదోలో ప్రతిభ చాటిన విద్యార్థికి ఘన సన్మానం



**ఆమనగల్లు,మే7 (నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నవ చైతన్య కాలనీకి చెందిన కొమ్ము ప్రసాద్ హర్ష పదో తరగతి ఫలితాల్లో 569 మార్కుల తో అద్భుత ప్రతిభ కనబరిచారు. తుర్కయంజాల్‌లోని కాకతీయ స్కూల్‌లో చదువుతున్న హర్షను, అతని తల్లిదండ్రులను ఆమనగల్లు మున్సిపాలిటీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లండన్ చిన్న జంగయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హర్ష భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమేష్, అప్సర్, తదితరులు ఉన్నారు

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ కలెక్టర్



**సంగారెడ్డిప్రతినిది, మే7 నినాదం :** సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) టి.ఎల్. సంగీత గురు వారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల అమలు తదితర అంశాలపై స్వల్పంగా చర్చించారు.

# పక్షి పిల్లలపై అమ్మ ప్రేమను చాటుకున్న వాణిశ్రీ యాదవ్



**కొడంగల్, మే 7(నినాదం) :** తల్లి చనిపోయిన పక్షి పిల్లల అరుపులు విన్న కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్. వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు వాటికి ఆహారం పెట్టి అమ్మ ప్రేమ ను చాటుకుంది. సాటి మనిషిని చేరదీసి, ఆదుకోవడం సాధారణ విషయమే కానీ సమాజంలో తోటి జీవరాశులైన పశు పక్షుల పై కూడా ప్రేమను పంచుకోవడం కూడా మానవ ధర్మం అనే మానవత్వాన్ని నిరూపించారు వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు. వేసవి కాలం తీవ్రతను గమనించి, తల్లి లేకపోయినా పిల్లపక్షులను కాపాడాలని ఆలోచించి వాటిని ఆదరించినట్లు వారు తెలిపారు. తన ఇంటి ఆవరణలో ఉన్న చెట్ల పై గూడు పెట్టిన తల్లి పక్షి రెండు రోజుల క్రితం చనిపోవడం తో పిల్ల పక్షులు ఆకలితో అరుస్తున్న అరుపులు విని వాటికి ఆహారం అందించి, నీళ్లు తాగించారు. దీంతో చుట్టుపక్కల వారు వారిని అభినందించారు.

# అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**పటాన్చెరు, మే7 (నినాదం) :** గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం..ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# మురుగు నీటిని నిల్వ ఉంచకుండా ప్రత్యేక శ్రద్ధ వహించండి

## చాకలి కుంట చెరువులో మస్కిటో లార్వి సైడ్ బాల్స్ విడుదల

## కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత



**జవహర్‌నగర్, మే7(నినాదం):** కాలనీలు ఖాళీ ప్రదేశాలలో.... మురుగునీటిని నిల్వ ఉంచకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే... దోమల వ్యాప్తిని నివారించవచ్చునని కీసర డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కీసర డిప్యూటీ కమిషనర్ వసంత గురువారం ఎంటమాలజీ విభాగం పనితీరును అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీసర డివిజన్ చాకలికుంట చెరువులో దోమ లార్వా అభివృద్ధి చెందకుండా మస్కిటో లార్వి సైడ్ ఆయిల్ బాల్స్ ను విడుదల చేశారు. అలాగే స్నేహ కాలనీలో ఇంటింటికి దోమల నివారణకు మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ దోమ మనుషులను కరిచినప్పుడు అవి మనుషులతో చేరి వారి లివర్లో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్త కణాలను నాశనం చేస్తాయని ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్ని జీవులు విభజన చెందిపోతాయన్నారు. దీనివలనూర్ జ్వరం వణుకుడితో కూడిన జ్వరం అసాధారణ రక్తస్రావం దీర్ఘస్వాస రక్తలేమి చిహ్నాలు స్పృహ కోల్పోవడం జరుగుతుందన్నారు. చలి జ్వరము తలనొప్పి కండరాల నొప్పి, చాతిలో నొప్పిగా ఉండడం దగ్గు చెమటలు పట్టడం వాంతులు విరేచనాలు నీరసంగా ఉండడం ఆయాసం మొదలైన మలేరియా లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ప్రారంభ దశలోన ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించవచ్చు అని తెలిపారు. దోమ కాటుకు గురైన 7 నుండి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ లాబరేటరీ టెస్టులు లేదా ఆర్టీసీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. అందువలన దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించవచ్చునని తెలిపారు. అనంతరం ఎంటమాలజీ సిబ్బందికి కీసర డివిజన్లో దోమల నివారణకు ఎప్పటికప్పుడు విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు భాస్కర్, తిరుపతి, రాజు, శ్రీనివాస్, స్వామి, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరకీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## జీవో 252 ను సవరించాలి

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్.. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు



**సిద్దిపేట, మే7(నినాదం):** జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన +.ా 252 ను సవరించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హైమావతి కి వినతి పత్రం సమర్పించారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం సందర్భంగా ఈ మేరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు టియూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా అధ్యక్షులు కె. రంగాచార్య, కమిటీ సభ్యుడు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి అరుణ్ కుమార్, కమిటీ సభ్యుడు,యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి, కమిటీ సభ్యులు, సిద్దిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఐత శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు ముంజ గిరి, సతీష్, వంశీధర్,కమిటీ సభ్యులు, మహిపాల్ రెడ్డి, పంగ రాజు లు కలిసి వినతి పత్రం అందజేశారు.. +.ా 252 లో పొందపరిచిన కొన్ని నిబంధనల వల్ల కొన్ని పెద్ద పత్రికలు, మీడియం పత్రికల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలస్ట్ లకు చిన్నపత్రికల్లోని కొందరికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. పెద్ద పట్టణాల్లో పనిచేస్తున్న వారికి ఒకే కార్డు వచ్చే పరిస్థితి ఉందని దానివల్ల సీనియర్ జర్నలిస్టులకు నష్టంకలుగుతున్నదని తెలిపారు.. అన్ని పత్రికలకు ప్రతి మండలానికి 150 కి పైగా సర్క్యులేషన్ ఉండాలనే నిబంధన వల్ల మండలాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు జారీ అయ్యే అవకాశం లేకుండా పోతున్నదని తెలిపారు౹ా=+× సర్టిఫికెట్ తో పాటు జూా సర్టిఫికెట్ కూడా ఇవ్వాలని సమాచార శాఖ అధికారులు అడుగుతున్నారని ఈ నిబంధన వల్ల పెద్ద పత్రికలకు కూడా అక్రిడీటేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా అప్లై చేసుకున్నవారు తమ పేరుతో రాసిఉన్న 60 ఆర్టికల్స్ అందజేయాలని.. పత్రికాయాజమాన్యం నుండి తమ పత్రికకు ఆర్టికల్స్ రాస్తున్నట్టుగా లేఖ తీసుకురావాలని కూడా సమాచార శాఖ అధికారులు అడుగుతున్నారని దానివల్ల ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.. ఏ సంస్థ కూడా లేఖలు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. పత్రికలకు కొన్ని మండలాల్లో ఎక్కువ.. కొన్ని మండలాల్లో తక్కువ సరక్యులేషన్ ఉండే పరిస్థితి ఉంటుందని దానివల్ల మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు రాకుండా పోతుందని అన్నారు..ఇలా కొన్ని నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అర్హులైన.. ఫీల్డ్ లో నిజంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు న్యాయం జరిగేవిధంగా +. ా ను సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. రాష్ట్ర సమాచార కమీషనర్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గారు చొరవ తీసుకొని +ా ను కొంత సరళతరం చేసి జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నారు.. సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల అభ్యర్థనను రాష్ట్ర సమాచార కమిషర్ దృష్టికి తీసుకు వెళ్తామని, ఈమేరకు రాష్ట్ర కమిషనర్ కు లేఖ రాయాలని డి పి ఆర్ ఓ వికుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రమాదాల నివారణకు మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించాలి

## విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి

## కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో , మే7 (నినాదం):** జిల్లాలో పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలు, వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు తదితర విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌ల నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి తదితరులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ, జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు, పరిశ్రమలలో ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత అత్యంత అవసరమని తెలిపారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. విపత్తులు సంభవించి నప్పుడు ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆ సమయంలో పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్ఓపీ) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల ప్రాంతాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా సమగ్ర మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), మున్సిపల్ శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన**

**అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా అభివృద్ధి ప్రణాళికలు**

**'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ బ్యూరో మే 7 (నినాదం)**

అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నా రు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా




ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్ల'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఉద్రిక్తత

## గంగుల క్యాంపు కార్యాలయం పై దాడి

**బండి సంజయ్, కేటీఆర్ వ్యాఖ్యల వివాదం రాజకీయ ఉద్రిక్తతకు దారి**

**బిఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలు**

**బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి పావని గౌడ్ ఇంటిపై బీజేపీ కార్యకర్తల దాడులు**



**కరీంనగర్, మే 7(నినాదం )**

కేటీఆర్ ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ ఆయనకు విషయ పరిజ్ఞానం లేదని, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడలేరని విమర్శించారు. అలాగే కాందిశీకుల భూ వివాదంలో బండి సంజయ్, రేవంత్ రెడ్డి ఇద్దరికీ సంబంధాలున్నాయని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన బండి సంజయ్, కేటీఆర్ తన ఆరోపణలను 48 గంటల్లో నిరూపించాలని సవాల్ విసిరారు. అలాగే కేటీఆర్ మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ, ఆధారాలు బయటపెడతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్‌లోని గంగుల కమలాకర్ శిబిర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై, పోలీసు వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. నగర పోలీసు కమిషనర్ పూర్తిగా విఫలమయ్యారని, ఇటీవల జరిగిన ఆభరణాల దుకాణం దోపిడీ ఘటనలో ఐదు రోజులు గడిచినా నిందితులను పట్టుకోలేదని ఆరోపించారు.బండి సంజయ్‌పై స్పందిస్తూ, కేటీఆర్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, సంజయ్‌కు విషయ పరిజ్ఞానం లేదని అన్నారు. అలాగే ఆయన మాదకద్రవ్యాలు వాడుతున్నారని, అందుకే ఆయన వెంట్రుకలు ఊడి గుండు అయింది అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో తుపాకీ సంస్కృతి పెరుగుతోందని, అలుగునూరులో ఓ హైకోర్టు న్యాయవాది ఖలీదు ను తుపాకీతో బెదిరించిన ఘటనను ప్రస్తావించారు.మీడియా సమావేశం కొనసాగుతుండగానే బీజేపీ కార్యకర్తలు కార్యాలయానికి చేరుకుని కౌశిక్ రెడ్డి వాహనంతో పాటు కార్యాలయ అద్దాలు, పూల కుండీలు ధ్వంసం. చేశారు. కార్యాలయంలోకి చొరబడి కౌశిక్ రెడ్డి పై దాడికి ప్రయత్నించగా





పోలీసులు అడ్డుకున్నారని తెలిపింది. ఘటన సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆరోపిస్తూ, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.అలాగే ఈ దాడిలో గాయపడిన కార్యకర్తలను బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, మాజీ ఏం ఎల్ సి నారదాస్ లక్ష్మణ్ రావు పరామర్శించారు. ఘటన పై నగర పోలీస్ కమీషనర్ కు కంప్లైంట్ ఇచ్చేందుకు వెళ్లగా కమీషనర్ లేకపోడం తో ఏసీపీ వెంకట్ స్వామి కంప్లైంట్ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ, నగర సభ్యులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా యాక్ట్వుగా వుండే పావని గౌడ్ ఇంటి పై బీజేపీ కార్యకర్తలు దాడిచేసిన సంఘటన పై పావని గౌడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఘటన పై విచారణ జరిపి దాడికి పాల్పడ్డ బీజేపీ నాయకులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు.

# తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు



**నియామక పత్రం అందజేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**కోరుట్ల, మే 7 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు నియామక పత్రం హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పెద్దపల్లి, భూపాలపల్లి ఎమ్మెల్యేలు విజయరామారావు, సత్య నారాయణ రావు లను శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహార ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ ప్రభుత్వ పెద్దలకు జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక తెలిపారు



# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70–80ల మధ్య విజయనగరం బ్యాకడ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# క్షమాపణ చెప్పిన నోరా ఫతేహి



'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఎదుట గురువారం హాజరైన నటి నోరా ఫతేహి క్షమాపణ చెప్పారు. ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, అయినా నటిగా బాధ్యతగా ఉండాలన్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. దిద్దుబాటు చర్యగా పలువురు అనాథ బాలికల చదువుకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ జాతీయ మహిళా కమిషన్‌కు లిఖిత పూర్వక క్షమాపణను ఇప్పటికే సమర్పించిన సంగతి తెలిసిందే. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారిత దిశగా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా, దిద్దుబాటు చర్యగా 50మంది ఆదివాసీ బాలికల విద్యకు ఆర్థిక సహాయం అందిస్తానని సంజయ్ దత్ హామీ ఇచ్చినట్లు ఎన్‌సీడబ్ల్యూ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది.

NINADAM CINEMA

# ఓటిటిలోకి తిమ్మరాజుపల్లి టీవీ

హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇపుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి.మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న



టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది అన్నది మిగిలిన కథ.



# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్టను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన



ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహిధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

# కార్తీ సరసన మీనాక్షి చౌదరి

## మ్యాడ్ డైరెక్టర్‌తో మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ప్లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# అగధ టీజర్ విడుదల



కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787